క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అక్క మహాదేవి జయంతి



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరు వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం అక్క మహాదేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ సంఘం సభ్యులు అక్క మహాదేవి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



మానవపాడు: మండలంలోని జల్లాపురంలో గురువారం కళాబృందం, షీ టీం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ మాట్లాడారు. మత్తు పదార్థాలు, బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరించారు. షీ టీమ్, డయల్–100 ప్రాముఖ్యత గురించి తెలిపారు. రోడ్డు నింబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో షీటీమ్ ఎస్ఐ రజిత, కళాబృందం సభ్యులు రాంరెడ్డి, శేషన్న, కృష్ణ, రామాంజనేయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

గద్వాల: దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆజాదికా అమృత్ మహోత్సవాలలో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు స్థానిక తేరు మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గడ్డం కృష్ణారెడ్డి, రామాంజనేయులు, కృష్ణవేణి, పాల్వాయి రాముడు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన



అలంపూర్: పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అధికారులు సందర్శించారు. పట్టణంలోని హరిజనవాడ జెడ్పీహెచ్ఎస్, న్యూప్లాట్స్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ సుభాష్ నాయుడు గురువారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చూడాలని, బయటి నుంచి వచ్చే వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దని, సెల్‌ఫోన్లు లోపలికి తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జెడ్పీహెచ్ఎస్ న్యూప్లాట్స్‌లో 156 మంది విద్యార్థులకు 156 మంది, జెడ్పీహెచ్ఎస్ హరిజనవాడ కేంద్రంలో 210 మందికి 210 విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ రాజు పరిశీలించినట్లు తెలిపారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని పది పరీక్ష కేంద్రం జెడ్పీ పాఠశాలలో 135 మంది విద్యార్థులకు 135, ప్రైమరీ పాఠశాలలో 129 మందికి 127 మంది విద్యార్థులు, మైనార్టీ గురుకుల పాఠశాలలో 160 మందికి 159 విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఇటిక్యాల ఎంఈఓ రాజు, డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్ గౌడ్ పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ వీరభద్రప్ప పర్యవేక్షించారు.

కేసు నమోదు

గద్వాల క్రైం: పోలీస్‌శాఖ అనుమతి లేకుండా గురువారం పాతబస్టాండులో ఏర్పాటు చేసిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ముగింపు సభ ఏర్పాటు చేశారని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై అబ్దుల్ షూకుర్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలో సభ ఏర్పాటుపై నిర్వాహకుడు రంజిత్‌కుమార్ అనుమతులు తీసుకోలేదని తెలిపారు. దీంతో నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

అలంపూర్: టీడీపీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని బుక్కాపురం, కోనేరు, ఉట్కూరు గ్రామాల్లో ఇంటింటా టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. పొలాల్లో పనులు చేస్తున్న కూలీలకు టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దిలేటి, ముజీబ్, చంద్రశేఖర్ నాయుడు, విశ్వం, భాస్కర్ ఉన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. గజేంద్రగౌడ్, రామాంజనేయులుగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జై హనుమాన్



ధరూరులో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ధరూరు: మండల కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పార్థసారథి ఆలయం నుంచి కండేటి హనుమన్న(ఆంజనేయ స్వామి) ఆలయం వరకు శోభాయాత్ర చేపట్టారు. కుర్వ డోళ్లు, బ్యాండు మేళాలతో స్వామి వారి ఊరేగింపు కొనసాగింది. యువకులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. అదేవిధంగా మండల కేంద్రంలోని అడివి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీ దేవి బండ్ల చంద్ర శేఖర్‌రెడ్డి దంపతులు అన్నదానం చేశారు. బండ్ల సత్యనారాయణ రెడ్డి, బండ్ల వెంకటేశ్వరరెడ్డి, రాధల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, కిష్టన్న, కిరణ్, పాల్గొన్నారు.

మానవపాడు: మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రఘు, లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ పాల్గొన్నారు.



అయిజలో హనుమాన్ శోభాయాత్ర..

కేటీదొడ్డి: మండలంలోని సుల్తాన్‌పురం, చింతలకుంట, కేటీదొడ్డి, తదితర గ్రామాలలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయిజ: హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువకులు ఆంజనేయస్వామి చిత్రపటాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 1,25,116 విరాళం అందజేశారు. భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేసి, భోజన వసతి కల్పించారు. ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



మల్దకల్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సుల్తాన్‌పురంలో హనుమాన్ శోభాయాత్ర

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు ఆలయంలో అర్చకులు మహాహోమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, సీతారాంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు శర్మ, చంద్రశేఖర్‌రావు, నరేందర్, బాబురావు, అర్చకులు శ్రీకాంత్‌జ్యోషి, సిబ్బంది పాల్గొన్నారు.



శాంతినగర్‌లో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కనులపండువగా నిర్వహించారు. స్థానిక మారుతీనగర్ హనుమాన్ ఆలయం నుంచి రామాలయం వరకు అలంపూర్–రాయచూర్ ప్రధాన రహదారిపై యాత్ర కొనసాగింది. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నారికేళాలు సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ నామస్మరణలు మార్మోగాయి.



గట్టులో పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

గట్టు: మండల కేంద్రంలోని గండి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో మీసాల బజారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పల్లకీ వైభవంగా కొనసాగింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



గద్వాలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



గట్టులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

గద్వాల: జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని బూత్‌స్థాయిలో పార్టీ జెండాను ఆయా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యకర్తలు సైతం తమ ఇళ్లపై పార్టీ జెండాను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌తో నిరుద్యోగులు ఆందోళనలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అయిజ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాదన్న జెండా ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ 1980 ఏప్రిల్ 6న స్థాపించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు, వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ ప్రతీద్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండల కన్వీనర్ తిరుమలేష్ పాల్గొన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు అయ్యరాజు, వెంకటేష్, అజీమ్, గోకారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవపాడు: మండలకేంద్రంలోని బీజేపీ 43వ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు బలరాంరెడ్డి, జిల్లా ఉపాధ్యాయుడు మధుసూదన్‌గౌడ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు బల్గెర, ఇందువాసి, గొర్లఖాన్‌దొడ్డి గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బల్గెర శివారెడ్డి, రాజప్ప, కొళాయి భాస్కర్, దోమ వీరన్న, నాగప్ప, నాగయ్య, బల్గెం నర్సింహులు, ఆంజనేయులు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని తక్కశిల బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వర్ రెడ్డి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహేంద్ర, కృష్ణ, బాలకృష్ణ, సూర్య, అనిల్‌కుమార్, మహేష్, నరసింహ, సూరి, గిరి, ప్రకాష్, పండు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బండ్ల గిరక పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

గట్టు: మండలంలోని మిట్టదొడ్డిలో గురువారం ఎడ్ల బండ్ల గిరక పోటీలను ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచ్ నర్సింహులు ప్రారంభించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో మూడు బండ్ల గిరక పోటీలను ఏర్పాటు చేశారు. పోటీలను తిలకించేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ ఎజితమ్మ, నిర్వాహకులు వినోద్, ఉరుకుందు, నర్సింహులు, ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని కొంకలలో వెలసిన నీలకంఠేశ్వరస్వామి వారి రథోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భ్రమరాంభ సమేత నీలకంఠేశ్వరస్వామి వారి కల్యాణాన్ని గ్రామానికి చెందిన ఆర్ సత్యనారాయణరెడ్డి, నారాయణమ్మ దంపతులు జరిపించారు. భాజాభజంత్రీలు, భజనలు, ఓం నమఃశివాయ శివపంచాక్షరి మంత్రం జపిస్తూ రథోత్సవాన్ని భక్తులు లాగారు. రథోత్సవం ముందు భక్తులు ఆడిన నందికోల ఆటలు భక్తులను అలరించాయి. శుక్రవారం స్వామివారి పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

గద్వాల సభకు తరలిన నాయకులు

కేటీదొడ్డి: జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రంజిత్‌కుమార్ హాజరుకానున్నారు. గురువారం నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ముగింపు సభకు మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివెళ్లారు. ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.



గద్వాలకు బయలుదేరిన కార్యకర్తలు

జీతాలు ఇవ్వాలని ధర్నా



కలుకుంట్ల కంపెనీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

మానవపాడు: జీతాలు ఇవ్వాలని బాధితులు గురువారం నది బయో ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎదుట ధర్నా చేపట్టారు. మండలంలోని కలుకుంట్లలో కంపెనీ ఎదుట నిర్వహించిన ధర్నాలో అశోక్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10 నెలల నుంచి జీతాలు అందక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ నడువక అప్పులపాలవుతున్నామన్నారు. కనీసం అనారోగ్యానికి గురైతే చూయించుకోవడానికి కూడా డబ్బులు లేవని వాపోయారు. పీఎఫ్, డీఏ, జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. జీతాలు ఇచ్చే వరకు ధర్నా విరమించమని హెచ్చరించారు. ఇప్పటికైనా జీతాలు ఇచ్చేలా కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరుశరాముడుగౌడ్, ఎల్లప్ప, దీవాకర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రావు, ఆంజనేయులు, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

అయిజ: వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని వీరబ్రహ్మేంద్ర శివ రామాలయ ప్రహరీ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంకాపురం రాముడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

రణదీవే పోరాటం స్ఫూర్తిదాయకం



అలంపూర్‌లో బీటీ రనదివేకు నివాళులర్పిస్తున్న నాయకులు

అలంపూర్: కార్మికుల చట్టాల కోసం బీటీ రణదీవే చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో బీటీ రణదీవే 33వ వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల సాధనలో బీటీ రనదివే పాత్ర మరచిపోలేమన్నారు. రోజుకు 14 గంటల పనినుంచి 9 గంటల పని కల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. కార్మిక వర్గాలను కులం, ప్రాంతం, వర్గం జాతి, భాష, లింగం వంటి అంశాలు కార్మిక వర్గాల ఐక్యతను విచ్చినం చేస్తోందన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మునిస్వామి, ఏసేపు, కుమార్, రాము, జయన్న ఉన్నారు.

ఘనంగా డీకే భరతసింహారెడ్డి జన్మదిన వేడుకలు

గద్వాల: మాజీ ఎమ్మెల్యే డీకే భరతసింహారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే భరతసింహారెడ్డి కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో అన్నదానం చేశారు. అదేవిధంగా కౌన్సిలర్ బండల పాండు అంధుల పాఠశాలలో భరతసింహారెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించారు.



ఆస్పత్రిలోని రోగులకు అన్నదానం నిర్వహిస్తున్న డీకే భరతసింహారెడ్డి

‘కంటి వెలుగు’ శిబిరం ప్రారంభం



పెద్దపోతులపాడులో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పరిమళదేవి

మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడులో గురువారం కంటివెలుగు కేంద్రాన్ని సర్పంచ్ పరిమళదేవి, డాక్టర్ యాకుబ్‌బాషాతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 35 మందికి కళ్ల అద్దాలు పంపిణీ చేశామని, 38 మందికి కంటి అద్దాల రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చంద్రన్న, పంచాయతీ కార్యదర్శి హరిత, శ్రావణి, లక్ష్మీనారాయణ, శారద, చిట్టెమ్మ, ఆశలు, పాల్గొన్నారు.

అర్హులకు సబ్సిడీ గొర్రెలు



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మి

అయిజ: అర్హులను గుర్తించి సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేయాలని తహసీల్దార్ లక్ష్మి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీఓ సాయిప్రకాష్, ఎంపీఓ నరసింహారెడ్డి, మండల పశువైద్యాధికారి సువర్ణ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. సబ్సిడీ గొర్రెల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించాలన్నారు. విచారణ పారదర్శకంగా చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

గట్టు: రెండో విడత సబ్సిడీ గొర్రెల పంపిణీకి అర్హులను గుర్తించాలని ఎంపీడీఓ చెన్నయ్య సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చెన్నయ్య మాట్లాడుతూ లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. మొత్తం 17 గ్రామ పంచాయతీల్లో 3182 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ ఉద్యోగులు, మృతిచెందిన వారిని జాబితా నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేష్, పశువైద్యాధికారి శ్రీకాంత్, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ధరూరు: మండలంలోని రేవులపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ దిబాకాంత్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టాస్‌లో భాగంలో రాష్ట్రంలో ఎంపిక చేసిన పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 1,2వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల్లో ఫైలేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఇర్షాద్, సీహెచ్ఓ రామకృష్ణ, ఎస్‌వీఓ శివన్న, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ట్రాన్స్‌మిషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా 1, 2వ తరగతి చదువుతున్న 68 మంది బాలబాలికలకు మైక్రో ఫైలేరియా వైద్య బృందం టెస్టులు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాక్‌సూబ్, ల్యాబ్ టెక్నీషియన్ నరహరిగౌడ్, హెల్త్ అసిస్టెంట్ వెంకటాద్రి నాయుడు, తదితరులు ఉన్నారు.



మానవపాడు బోరవెల్లిలో పాఠశాల విద్యార్థికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

మానవపాడు: మండలంలోని బోరవెల్లి, ఇటిక్యాల మండలంలోని యూక్తాపూర్ లో డాక్టర్ రిజ్వానా తాన్విర్, డాక్టర్ సంతోష్, శేఖర్‌ల ఆధ్వర్యంలో ఆయా పాఠశాల విద్యార్థులకు ఫైలేరియా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బీటీ రోడ్డు



తాటికుంట - తప్పెట్లమొర్సు గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు

మల్దకల్: మండలంలోని తాటికుంట స్టేజీ నుంచి తప్పెట్లమొర్సు గ్రామం మధ్యన ఉన్న బీటీ రహదారి ప్రమాదకరంగా మారింది. బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడి ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వాహనదారులు వాపోతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని ఆయా గ్రామస్తులు పేర్కొన్నారు. ఏడేళ్ల కిందట నిర్మించిన బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలకు ఎలాంటి మరమ్మతు చేయకపోవడంతో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి దుస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలకు పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.